సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్‌ నంబర్‌కు వాట్సాప్‌ చేయండి

78932 44734

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

అండర్‌ పాస్‌వే బాధితులకు పరామర్శ



బాధితులతో మాట్లాడుతున్న గోపాలకృష్ణ

గోపాలపట్నం: సింహాచలం రైల్వే స్టేషన వద్ద అండర్‌ పాస్‌వే నిర్మాణానికి రైల్వే అధికారులు బుధవారం చంద్రనగర్‌ వద్ద రైల్వే స్థలంలో ఉన్న పాకలు తొలగించారు. ఈ విషయం తెలుసుకున్న 89వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకుడు అయితంశెట్టి గోపాలకృష్ణ బాధితులను పరామర్శించారు. విషయాన్ని ఫోన్‌లో పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్‌కు వివరించారు. రోడ్డున పడిన వారికి తక్షణ సాయం అందివ్వాలని కోరారు. ఆనంద్‌కుమార్‌ విషయాన్ని జోన్‌ 8 కమిషనర్‌ మల్లయ్య నాయుడుకు తెలియజేయగా ఆయన పాకలు తొలగించిన ప్రాంతానికి చేరుకుని బాధితులతో మాట్లాడారు. సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

11 కిలోల గంజాయి స్వాధీనం



పట్టుబడిన గంజాయితో నిందితులు

గోపాలపట్నం: గంజాయి రవాణా చేస్తున్నారనే పక్కా సమాచారంతో నగర టాస్క్‌ ఫోర్స్‌ పోలీసులు దాడి చేసి ఎన్‌ఏడీ జంక్షన్‌లో ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నారు. వారి నుంచి 11 కిలోల గంజాయితో పాటు మూడు సెల్‌ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిని ఎయిర్‌పోర్టు పోలీసులకు అప్పగించారు.

క్రీడా మైదానం అభివృద్ధి చేయాలని వినతి



కార్పొరేటర్‌ లక్ష్మణరావుకు వినతిపత్రం సమర్పిస్తున్న ఎస్సార్‌కాలనీ యువత

సింథియా: జీవీఎంసీ 62వ వార్డు ఎస్సార్‌ కాలనీలోని వాలీబాల్‌, క్రికెట్‌ క్రీడామైదానాలను ఆధునికీకరించాలని కాలనీ యువత కార్పొరేటర్‌ బల్ల లక్ష్మణరావును కలిసి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్‌ లక్ష్మణరావు సమస్యను పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి ఆడారి ఆనంద్‌కుమార్‌ దృష్టికి తీసుకువెళ్లి త్వరలో క్రీడా మైదానాలను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు భీశెట్టి గణేష్‌, కాలనీ యువత తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా 'వై ఏపీ నీడ్స్‌ జగన్‌'



ప్రజలకు వై ఏపీ నీడ్స్‌ జగన్‌ బుక్‌లెట్స్‌ అందజేస్తున్న నాయకులు

సింథియా: జీవీఎంసీ 40వ వార్డు ఏకేసీకాలనీ సచివాలయం పరిధిలో కార్పొరేటర్‌ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్‌ జగన్‌ కార్యక్రమాన్ని చురుగ్గా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా గత నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో ఏకేసీకాలనీ సచివాలయం పరిధిలో జరిగిన అభివృద్ధి, అందజేసిన సంక్షేమ పథకాలను గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు, వార్డు వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

నాడు కొండ వాలు ప్రాంతాల ప్రజలు తమ ఇళ్లకు వెళ్లేందుకు సరైన దారి లేక ఆందోళన చెందేవారు. బండలు, శిథిలమైన మెట్ల మార్గంలో రాకపోకలు సాగించడానికి అవస్థలు పడేవారు. వర్షాల సమయంలో జారి పడి ప్రమాదాలకు గురయ్యేవారు. మరో వైపు రక్షణ గోడలు లేక బండరాళ్లు ఇళ్లపై ఎప్పుడు పడతాయోనని బిక్కుబిక్కుమనేవారు. దేవుడిపై భారం వేసి జీవనం సాగించేవారు.

నేడు కొండవాలు ప్రాంతాల్లో పరిస్థితులు మారాయి. ఎక్కడికక్కడ మెట్ల మార్గాలు రూపుదిద్దుకుంటున్నాయి. అవసరమైన చోట రిటైనింగ్‌ వాల్స్‌ (రక్షణ గోడలు) అందుబాటులోకి వస్తున్నాయి. తాగునీటి పైప్‌లైన్లు వేస్తున్నారు. ఫలితంగా కొండవాలు ప్రాంతాల ప్రజలు నిశ్చింతగా జీవనం సాగిస్తున్నారు.

కొండవాలు.. లేదు దిగులు

- కొండవాలు ప్రాంతాల్లో మౌలిక వసతులు
- రిటైనింగ్‌ వాల్స్‌ నిర్మాణంతో స్థానికులకు భరోసా
- మెట్ల మార్గాలతో రాకపోకలకు తీరిన కష్టాలు



ఇది కదా అభివృద్ధి

కొండవాలు ప్రాంతాల్లో నిర్మించిన మెట్ల మార్గాలు, రక్షణ గోడల వివరాలు

వార్డు	ప్రాంతం	నిధులు
60	ఇందిరా కాలనీ	రూ.19.80 లక్షలు
60	అశోక్‌నగర్‌	రూ. 9.60 లక్షలు
59	నక్కవానిపాలెం	రూ. 20 లక్షలు
59	హనుమాన్‌నగర్‌	రూ.9.60 లక్షలు
59	శాంతినగర్‌	రూ.14.60 లక్షలు
62	ఏఎస్‌ఆర్‌ కాలనీ	రూ.6.80 లక్షలు
62	దుర్గానగర్‌	రూ.16.50 లక్షలు
62	ప్రకాష్‌నగర్‌	రూ.4.50 లక్షలు
62	క్రాంతినగర్‌	రూ.9.80 లక్షలు
60	జనతా కాలనీ	రూ.13.60 లక్షలు
59	హిమాచల్‌నగర్‌	రూ.14 లక్షలు



దుర్గానగర్‌ కొండవాలు ప్రాంతంలో నిర్మించిన రక్షణ గోడ



నాడు: నక్కవానిపాలెం కొండ ప్రాంతంలో మెట్ల మార్గం దుస్థితి



నేడు: నక్కవానిపాలెం కొండ ప్రాంతంలో కొత్తగా నిర్మించి మెట్ల మార్గం



దుర్గానగర్‌ కొండవాలు ప్రాంతంలో రక్షణ గోడ నిర్మాణం



నాడు: ఇందిరా కాలనీలో శిథిలమైన మెట్ల మార్గం



నేడు: ఇందిరా కాలనీలో నూతనంగా నిర్మించిన మెట్ల మార్గం

మల్కాపురం: ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రజలకు మేలు చేయడమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారు. అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నారు. విద్య, వైద్యంతో పాటు మిగిలిన అన్ని రంగాలను అభివృద్ధి చేస్తూ పేదల బతులకు భరోసా కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గంలోని కొండవాలు ప్రాంతాల ప్రజల సమస్యకు పరిష్కారం చూపారు. నివాసాలపై కొండ చరియలు విరిగి పడకుండా రిటైనింగ్‌ వాల్స్‌ నిర్మాణం, రాకపోకలకు వీలుగా మెట్ల మార్గాలు నిర్మించి అక్కడి ప్రజలు హాయిగా జీవించే అవకాశం కల్పించారు.

జీవీఎంసీ ద్వారా అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిచ్చారు. ప్రతి వార్డుకు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడంతో ఇప్పటికే అనేక పనులు పూర్తయ్యాయి. ప్రధానంగా కొండవాలు ప్రాంతాల్లో మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చాయి.- 62వ వార్డు దుర్గానగర్‌ కొండ ప్రాంతంలో రక్షణ గోడ నిర్మించారు.ఇవి కాక సీసీ కాలువలు,సీసీ రోడ్ల నిర్మాణాలు సుమారు రూ.36 లక్షలతో పూర్తి చేశారు. కొన్ని నిర్మాణాలు ఇప్పటికే పూర్తి కాగా, మరికొన్ని నిర్మాణ దశలో, ఇంకొన్ని టెండరు దశలో ఉన్నాయి.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు



పారిశ్రామిక ప్రాంతంలోని పలు కొండ వాలు ప్రాంతాల్లో మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడేవారు. మెట్ల మార్గాలు శిథిలమై రాకపోకలకు ఇబ్బంది పడేవారం. రక్షణ గోడలు లేక వర్షాల సమయంలో బండరాళ్లు ఇళ్లపై పడేవి. కొన్ని ప్రాంతాల్లో మట్టి రోడ్లు ఉండేవి. నేడు వాటికి మహర్దశ పట్టింది. కొండ వాలు ప్రాంతాల్లో ఎన్నడూ లేని అభివృద్ధి పనులు చేపట్టిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

– చట్టి వినయ్‌, మల్కాపురం

ఎన్నడూ ఊహించలేదు



నక్కవానిపాలెం కొండ ప్రాంతంలో గతంలో మెట్ల మార్గం,సీసీ రోడ్డు,వీధి కాలువలు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి.అసలు ఈ పనులు జరుగుతాయా అన్న సందేహం ఉండేది. కానీ వైఎస్సార్‌ ప్రభుత్వం కొండ ప్రాంతంలో మెట్ల మార్గంతో పాటు సీసీ రోడ్డు,వీధి కాలువ నిర్మించడం చాలా సంతోషంగా ఉంది. ఈ వసతులతో మా ప్రాంత వాసులు ప్రశాంతంగా జీవిస్తున్నారు.

– పి.అప్పారావు, నక్కవానిపాలెం

మోడల్‌ కాలనీగా వుడా లేఅవుట్‌

- వైఎస్సార్‌సీపీ 'పశ్చిమ' సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్‌
- ఆలయాల నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన కార్యక్రమంలో ఆనంద్‌కుమార్‌

విశాఖ విద్య: మర్రిపాలెం వుడా లే అవుట్‌ మోడల్‌ కాలనీగా మారడంలో డిప్యూటీ మేయర్‌ జియ్యాని శ్రీధర్‌ కృషి ఎంతో ఉందని వైఎస్సార్‌ సీపీ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్‌ ఆడారి ఆనంద్‌ కుమార్‌ అన్నారు. 52వ వార్డు మర్రిపాలెం వుడా లేఅవుట్‌లో వుడా లేఅవుట్‌ రెసిడెన్సియల్‌ వెల్ఫేర్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో శివాలయం, అమ్మవారి ఆలయం, శ్రీ వల్లి దేవసేన సహిత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాల నిర్మాణానికి పెద్దలతో కలసి ఆనంద్‌ కుమార్‌ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలన్నారు. వుడా లే అవుట్‌ ప్రాంతం ఆధ్యాత్మికత, ప్రశాంతతకు నిలయంగా మారిందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అసోసియేషన్‌ సభ్యులకు తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్‌ జియ్యాని శ్రీధర్‌, అసోసియేషన్‌ కార్యదర్శి సురేష్‌, క్యాషియర్‌ కనకారావు, బాలాజీ పాఠశాల డైరెక్టర్‌ ఎం. రవికుమార్‌, వినాయక గుడి చైర్మన్‌ మురళీ పట్నాయక్‌, కార్యదర్శి సూర్యనారాయణ, జాయింట్‌ కార్యదర్శి శంకర్‌, వ్యవసాయ మార్కెట్‌ కమిటీ మాజీ చైర్మన్‌ ఆల్గా కష్ణ, 90వ వార్డు వైఎస్సార్‌ సీపీ నాయకుడు నమ్మి శ్రీను అసోసియేషన్‌ సభ్యులు పాల్గొన్నారు.

మల్కాపురం పోలీస్‌ స్టేషన్‌ ప్రారంభం



నూతన శోభతో మల్కాపురం స్టేషన్‌

మల్కాపురం: మల్కాపురం పోలీస్‌స్టేషన్‌కు కొత్త కళ వచ్చింది.గతంలో రంగులు వెలసిన గోడలు, అసంపూర్తి సౌకర్యాలతో ఉండేది. కోరమాండల్‌ సంస్థ సీఎస్సార్‌ నిధులతో మల్కాపురం స్టేషన్‌కు కొత్త హంగులు వచ్చాయి. దీంతో ఆధునికీకరించిన పోలీస్‌ స్టేషన్‌ను బుధవారం డీసీపీ-2 కె.ఆనంద రెడ్డి,కోరమాండల్‌ వైస్‌ ప్రెసిడెంట్‌ ఎం.జ్ఞానసుందరం ప్రారంభించారు.స్టేషన్‌ అభివృద్ధికి సహకరించిన కోరమాండల్‌ అధికారులను ఆనందరెడ్డి అభినందించారు. కోరమాండల్‌ అధికారులతో పాటు సీఐ జి.డి.బాబు,ఎస్‌ఐ దేవుడమ్మ పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

డిప్యూటీ మేయర్‌ జియ్యాని శ్రీధర్‌



సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న జియ్యాని శ్రీధర్‌

కంచరపాలెం:జగనన్న పరిపాలనలో రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధిలో దూసుకు పోతుందని డిప్యూటీ మేయర్‌ జియ్యాని శ్రీధర్‌ అన్నారు. జీవీఎంసీ 56వ వార్డు మళ్లసూరివీధిలోని 266 సచివాలయం పరిధిలో వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఆడారి శ్రీను ఆధ్వర్యంలో బుధవారం జరిగిన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు సీఎం కావాలంటే' కార్యక్రమాన్ని శ్రీధర్‌ ప్రారంభించారు. నియోజకవర్గ సమన్వయకర్త ఆనందకుమార్‌ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు 52,56,57 వార్డుల క్లస్టర్‌ ఇన్‌చార్జి పల్లా ఎర్నికుమార్‌ యాదవ్‌ తెలిపారు. ముందుగా సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరించి, పార్టీ జెండాను ఎగురవేశారు. జియ్యాని శ్రీధర్‌ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతీ పేదవాడికి అన్ని సంక్షేమ ఫలాలు అందించాలనే ఉద్దేశంతో ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో గవర కార్పొరేషన్‌ డైరెక్టర్‌ కొణతాల నర్సింగరావు, సర్వసిద్ధి సాయిలత, సి. రమణ, శేషు, అప్పలనర్సమ్మ, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, సీవోలు, ఆర్పీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోధన పద్ధతులు అభినందనీయం



బోధన పరికరాలను పరిశీలిస్తున్న ఎంఈవో దివాకర్‌

గోపాలపట్నం: వెంకటాపురం హరిజన కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సౌజన్య బోధించేందుకు అనుసరిస్తున్న విధానాలు అభినందనీయమని ఎంఈవో దివాకర్‌ అన్నారు. ఈ మేరకు బుధవారం నిర్వహించిన స్కూల్‌ కాంప్లెక్స్‌ సమావేశంలో ఆయన బోధనా పరికరాలు పరిశీలించారు. ఆమె ప్రాథమిక స్థాయిలో టీచింగ్‌ లెర్నింగ్‌ మెటీరియల్‌ తయారు చేసింది. విద్యార్థులకు అక్షరాలు సులువుగా అర్థమయ్యే విధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎంఈవో దివాకర్‌ మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధనా పద్ధతులు ఎప్పటికప్పుడు మార్చుకోవాలని సూచించారు. బోధనలో ప్రతిభ కనబరిచి విద్యార్థులను ఆకట్టుకోవాలన్నారు. బోధనా పరికరాలు తయారు చేసుకుని పాఠశాలు చెప్పడం వల్ల మంచి ఫలితాలు వస్తాయన్నారు.

రేపు విద్యుత్‌ సరఫరాకు అంతరాయం

మల్కాపురం: శ్రీహరిపురం సబ్‌స్టేషన్‌ పరిధిలో నిర్వహణ పనుల కారణంగా పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్‌ సరఫరాకు అంతరాయం నెలకుంటుందని జోన్‌-2 ఈఈ బి.ఆర్‌.నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పిలకవానిపాలెం, అన్నమ్మకాలనీ,ఉప్పరకాలనీ,రామ్‌నగర్‌,శ్రీనివాస్‌నగర్‌,గుల్లలపాలెం,అశోక్‌నగర్‌,బర్మాకాలనీ,ఎదురవానిపాలెం,గొందేశివానిపాలెం,హనుమాన్‌సంజీవ్‌కాలనీ,శ్రీరామ్‌నగర్‌,పవన్‌పుత్రకాలనీ,కోడిపందాలదిబ్బ, కుంచిమాంబకాలనీ, ఎంఐజీ-1,ఎంఐజీ-2 ప్రాంతాలు ఇందిరా కాలనీ 1, 2 ప్రాంతాలు,ములగాడ 1,2 ప్రాంతాలు,ఎక్స్‌సరీ్వసమెన్‌కాలనీ ప్రాంతాలకు శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటలకు వరకు విద్యుత్‌ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

మర్రిపాలెం: ఎన్‌ఎస్‌టీఎల్‌ 11 కేవీ సబ్‌స్టేషన్‌ పరిధిలో నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం విద్యుత్‌ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ బి.కె.నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మర్రిపాలెం వుడా కాలనీ, గాంధీనగర్‌, నేతాజీనగర్‌, రైతుబజార్‌, గురజాడ నగర్‌, జర్నలిస్టుల కాలనీ, పాస్‌పోర్ట్‌ ఆఫీస్‌, రిలయన్స్‌ పెట్రోల్‌ బంక్‌, మహాత్మా కాలనీ పార్కు, వంశీనగర్‌, జీఐఎస్‌ ఏరియా, వుడా, గంగా గోదావరి, అపార్ట్‌మెంట్లు, అయ్యప్పనగర్‌ ప్రాంతాల్లో విద్యుత్‌ సరఫరా ఉండదని తెలిపారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

- అందుకే ఆయనను మళ్లీ గెలిపించుకోవాలి
- జీవీఎంసీ కో ఆప్షన్‌ సభ్యుడు బెహరా భాస్కరరావు
- వార్డుల్లో ఉత్సాహంగా వై ఏపీ నీడ్స్‌ జగన్‌... కార్యక్రమం



కంపరపాలెం సభలో మాట్లాడుతున్న బెహరా భాస్కరరావు



61వ వార్డులో సంక్షేమ పథకాలు లబ్ధిని వివరిస్తున్న కార్పొరేటర్‌ సుధ, బద్రీనాథ్‌



58వ వార్డులో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్‌ లావణ్య, నాయకులు

గోపాలపట్నం: ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని జీవీఎంసీ కో ఆప్షన్‌ సభ్యుడు బెహరా భాస్కరరావు అన్నారు. 92వ వార్డు 459 సచివాలయం పరిధి కంపరపాలెంలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే... కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జెండాను, సచివాలయంలో ప్రభుత్వ పథకాల వివరాల బ్యానర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బెహరా మాట్లాడుతూ సీఎం వైఎస్‌ జగన్‌ తన నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలను చేరవేశారని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో కూడా సంక్షేమ పథకాలు ఆగలేదన్నారు. వలంటీర్‌-సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలందరికీ మెరుగైన సేవలందించారని చెప్పారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ప్రతిపక్ష నేత చంద్రబాబు.. ఇపుడు ఓట్ల కోసం మోసపూరిత హామీలతో ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ప్యాకేజీ స్టార్‌ పవన్‌ కల్యాణ్‌ దీనికి వంత పాడుతూ వాటాలు తీసుకుని తాటాకు చప్పుల్లు చేసేందుకు సిద్ధమవుతున్నాడని విమర్శించారు. రాష్ట్ర ప్రజలంతా వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ సచివాలయంలో వివిధ పథకాల ద్వారా రూ.24.79 కోట్లు మంజూరయ్యాయన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షులు అప్పలస్వామి నాయుడు, గుణిశెట్టి శ్రీనివాసరావు, క్లస్టర్‌ ఇన్‌చార్జి గేదెల మురళీకృష్ణ, సీవో ఝాన్సీ, వరలక్ష్మి, కంపర రామకృష్ణ, అట్ట శంకర్‌, కె.రాజ్యలక్ష్మి, కంపర సత్తిబాబు, నీలాపు శ్రీనివాస రెడ్డి, దవల మోహన్‌ పాల్గొన్నారు.

58, 61 వార్డుల్లో..

మల్కాపురం: జీవీఎంసీ 58వ వార్డు గుల్లలపాలెం, రామ్‌నగర్‌ సచివాలయాల పరిధిలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే... కార్యక్రమం నిర్వహించారు. పశ్చిమ క్లస్టర్‌-2 అధ్యక్షుడు అంగ రామ్‌ప్రసాద్‌, జేసీఎస్‌ కన్వీనర్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జెండాను కార్పొరేటర్‌ లావణ్య ఎగురవేశారు. అనంతరం సచివాలయం పరిధిలో లబ్ధిదారులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం అందించిన మొత్తాన్ని వివరించారు. మళ్లీ వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిని చేస్తే సంక్షేమ పథకాలు మరింత మంది లబ్ధిదారులు వస్తాయన్నారు. అంగ రామ్‌ప్రసాద్‌, పిల్లా కన్నబాబు మాట్లాడుతూ గుల్లలపాలెం సచివాలయం పరిధిలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా అర్హులకు రూ.21.02 కోట్లను అందజేశారని వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లు పాల్గొన్నారు.

- 61వ వార్డు జనతా కాలనీ 339 సచివాలయం పరిధిలో బుధవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే... కార్యక్రమం నిర్వహించారు. పశ్చిమ క్లస్టర్‌-1 అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్‌ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 60, 61 వార్డుల కార్పొరేటర్లు పి.వి.సురేష్‌, కొణతాల సుధ పాల్గొని జనతా కాలనీ ప్రాంత లబ్ధిదారులు వివిధ పథకాల ద్వారా అందుకున్న మొత్తాన్ని వివరించారు. కార్యక్రమంలో 62వ వార్డు కార్పొరేటర్‌ బల్లా లక్ష్మణరావు గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.